## ౧
# పౌలు బాప్తిస్మాన్ని ప్రకటించాడు

''పౌలు వాక్యము బోధించుటయందు ఆతురతగలవాడై, యేసే క్రీస్తని యూదులకు దృఢముగా సాక్ష్యమిచ్చుచుండెను ... మరియు కొరింథీయులలో అనేకులు విని విశ్వసించి బాప్తిస్మము పొందిరి'' (అపొ. 18:5-8).

పౌలు అనబడిన సౌలు గొప్ప సంఘ హింసకుడైయుండి యేసుక్రీస్తు యొక్క సువార్తను ప్రకటించే గొప్ప సువార్తికుడయ్యాడు. అతడు ప్రభువైన యేసును చూచిన తరువాత తన పరిచర్యను ప్రారంభించాడు, అతడు మూడు రోజులు ఉపవాసముండి, ప్రార్థన చేసి, బాప్తిస్మం పొంది తన పాపాలను కడిగివేసుకున్నాడు (అపొ. 22:16). ఒకప్పుడు తాను హింసించిన విశ్వాసానికి విధేయుడై అప్పుడు దాన్ని ప్రకటించడానికి ప్రారంభించాడు (గలతీ. 1:23). అతడు మనుష్యులవలన దానిని నేర్చుకోలేదు (గలతీ. 1:11, 12) గాని ఆత్మద్వారాను (ఎఫెసీ. 3:3), యేసుక్రీస్తు ద్వారానే అతడు దానిని పొందాడు (1 కొరింథీ. 14:37).

అసలైన 12మంది అపొస్తలులును, యితర క్రొత్త నిబంధన ప్రవక్తలందరివలె అపొస్తలుడుగా, పౌలు అదే సందేశాన్ని ప్రకటించాడు. ఈ కారణాన్నిబట్టి పౌలు యొక్క సువార్త, దైవప్రేరేపితులైన యితర మనుష్యుల సువార్తను పోలినదై నిజమైన ఒకే సువార్తగా ఉంది. ఎవడైనా మరియొక సువార్తను ప్రకటించినట్టయితే వాడు శాపగ్రస్తుడవుతాడు (గలతీ. 1:8, 9). పేతురు ప్రకారం, పౌలు యొక్క రచనలు కూడ పేతురు వ్రాసిన యితర లేఖనాలవలె వాటితో సమన్వయంగా ఉండి అదే అధికారాన్ని కలిగియున్నాయి (2 పేతురు 3:15-17). పౌలు వ్రాసినవన్నీ కూడా దైవ ప్రేరేపితులైన యితరులు బోధించినదానికి ప్రతిభింబంగా ఉన్నట్టు భావింపబడ్డాయి.

పౌలు యొక్క ప్రసంగాల సంగ్రహాలు కార్యగ్రంథంలో భద్రపరచబడ్డాయి (13:16-41; 14:15-17; 22:1-21; 26:2-23), తన బాప్తిస్మాన్ని గూర్చి సూచించినది తప్ప, బాప్తిస్మాన్ని గూర్చి అతని ప్రతిపాదనలేవి దాఖలు చేయబడలేదు (22:16). తన బోధను విన్నవారు బాప్తిస్మం పొందారు (16:15, 33; 18:8), అంటే అతని ప్రసంగంలో బాప్తిస్మం చేర్చబడినట్టు అది సూచిస్తుంది. బాప్తిస్మాన్ని గూర్చిన అతని గ్రహింపును, అతడు కొందరికి బాప్తిస్మమిచ్చిన వాస్తవాన్ని అతని పత్రికలు బయలుపరచుతున్నాయి (1 కొరింథీ. 1:16).

అది ఒక వట్టిదైన కర్మకాండగా గాని, వ్యర్థమైన ఆచారంగా గాని లేక బాప్తిస్మం గ్రుడ్డి విధేయతతో కాక యేసు యొక్క మరణం, సమాధి, పునరుత్థానాలనే వాటికి హృదయపు మార్పుకు సంబంధించిన ప్రత్యుత్తరంగా పౌలు యొక్క రచనల్లో బాప్తిస్మం వర్ణింపబడింది.

### రోమా 6:1-18

రోమా 5లో, నీతిమంతునిగా తీర్పు కృపకు (5:2, 15, 17, 20, 21), రక్షించడానికి, దేవునితో సమాధానపరచడానికి (5:1, 9, 10) తన జీవితం, రక్తం, మరణం అనేవాటి ద్వారా

(5:9, 10) ప్రభువైన యేసు ఆధారమైయున్నట్టు పౌలు ప్రదర్శించాడు. ఒకడు యేసు యొక్క మరణం, సమాధి, పునరుత్థానాలలో బాప్తిస్మం ద్వారా పాలు పొందినప్పుడు ఈ మేళ్లన్నీ పాపాన్ని ప్రోత్సహించడానికి గాక (రోమా 6:1, 2), పాప జీవితంనుండి మనలను విడిపించడానికే అనుగ్రహించబడ్డాయి (రోమా 6:2). సరిగా గ్రహించి హృదయ పూర్వకంగా విధేయత చూపిన బాప్తిస్మం పాపం విషయంలో మరణాన్ని, పాపంనుండి స్వాతంత్ర్యాన్ని తెస్తుంది (రోమా 6:4-6, 17, 18).

రోమా 6:3, 4లో బాప్తిస్మాన్ని గూర్చి పౌలు యొక్క చర్చ యేసు మరణంలో గల మేళ్లన్నిటికి తెరువబడిన ద్వారంగా బాప్తిస్మాన్ని చూపించడం పౌలు యొక్క ఉద్దేశం కాదు. క్రీస్తులోనికి, ఆయన మరణంలోనికి బాప్తిస్మం ద్వారా అలాటి మేళ్లు పొందడం సాధ్యం చేయబడినా ఈ నిత్య భాగంలో ఉద్దేశం అది కాదు, కాని, పాపంనుండి స్వాతంత్ర్యాన్ని అనుగ్రహించే బాప్తిస్మమందు యేసు తనకు చేసినదానికి హృదయ పూర్వకమైన జవాబుగా బాప్తిస్మంలో ఒకడు ఆయన మరణమందు పాలుపొందుతాడు. పాపం విషయమై మృతుడైనప్పుడు, పాపంనుండి విడుదల పొందిన నూతన జీవం ఫలించాలి అని పౌలు చూపగోరాడు.

పౌలు చెబుతుందేమంటే, బాప్తిస్మం ద్వారా ఒకడు యేసు యొక్క మరణంలోనికి ప్రవేశిస్తాడు. ఒకనితో మరణంలోనికి ప్రవేశించినందున అతనితో కూడ మరణించాడనే అర్థం వస్తుంది, యేసుతో కూడ మరణాన్ని తెచ్చేదే బాప్తిస్మం. ఈ సందర్భంలో మరణమనేది పాపం విషయమైన మరణమైయుంది. ఒకని పాపపు గతంనుండి స్వాతంత్ర్యం పొందిన నూతన జీవం దాన్ని వెంబడించాలి. ''పాపము విషయమై చనిపోవడం'' (రోమా 6:2) అనే ప్రయోగంవలన క్రైస్తవుడు పాపాన్ని సేవించే విషయంలోను, దానిని జరిగించే విషయంలోను చనిపోయినవాడై ఉండాలని పౌలు భావించాడు. ఈ మరణం పాపంనుండి స్వాతంత్ర్యం పొందిన నూతన జీవితాన్ని ప్రతిఫలంగా పొందాలి, అంటే పాపం తన గమ్యమైన జీవితం ఇక ఎన్నటికి కాకుండ పోవాలి. పాపం విషయంలో చనిపోయే సంఘటన బాప్తిస్మం అనే స్థలంలో జరుగుతోంది. యేసుతో కూడ బాప్తిస్మమందు పాతి పెట్టబడినప్పుడు ఒకడు పాపం విషయమై చనిపోయిన స్థితిలో ప్రవేశిస్తాడు. ''మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్థకమగునట్లు, మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడ సిలువవేయబడెనని యెరుగుదుము'' (రోమా 6:6). ఈ విధంగా బాప్తిస్మమందు పాపం విషయమై చనిపోయిన వ్యక్తి పాపంనుండి విడుదల పొందుతాడు (రోమా 6:7, 18).

యాంత్రికమైన భౌతిక చర్య మాత్రమే పాపంనుండి విడుదల పొందిన నూతన జీవాన్ని తెస్తుందనే నిర్ణయానికి ఎవడునూ రాకుండ ఉండేలా, ''పాపంనుండి విడుదల'' పొంది ఒకడు ''నీతికి వారసుడవుతాడని'' పౌలు చెప్పడానికి వెళ్లాడు (రోమా 6:18). తాను అప్పగింపబడిన ''ఉపదేశ క్రమానికి హృదయ పూర్వకంగా లోబడినప్పుడే'' యిది జరుగుతుంది (రోమా 6:17). బాప్తిస్మమనే కార్యం ద్వారా యిది సంభవించినా కేవలం ఒక వ్యక్తి భౌతికమైన చర్య చేసినందుననే అది జరగదు. కాని యేసు సమాధి చేయబడినట్టు ఒకడు భౌతికంగా సమాధి చేయబడినప్పుడు, అతడు ఆత్మ సంబంధంగా తన పాత జీవిత విషయమై చనిపోయినవాడై దాన్ని పాతిపెట్టినవాడై నూతన జీవితం పొందునట్టు లేపబడినప్పుడు అది జరుగుతుంది.

బాప్తిస్మాన్ని జంతు బలిగా కాక ఒకని సొంత వ్యక్తిత్వమే బలిగా అర్పించబడాలని పౌలు తెలిపాడు (రోమా 6:6). ఈ విధంగా క్రొత్త నిబంధనలో పాపానికి బలి ఇంకా నిలిచేయుంది –

జంతువులను బలియిచ్చుట కాదు, క్రీస్తుతో కూడ సిలువ వేయబడినట్టు పాపియొక్క ప్రాచీన పురుషుని అతడు సిలువ వేయవలసియుంది (గలతీ. 2:20; రోమా 12:1) ఆయన కొరకు నూతన జీవం పొంది నడుచుకొనేలా యిది జరగాలి. పౌలు ఉద్దేశంలో బాప్తిస్మమంటే, ఈ మరణం, సిలువ వేయబడడం జరిగినప్పుడు, తనకు అప్పగింపబడిన ఉపదేశ క్రమానికి ఒకడు హృదయ పూర్వకంగా లోబడినప్పుడే యిది జరుగుతుంది (రోమా 6:6, 7, 17, 18).

కేవలం కర్మకాండ ఇలాటి బలిని జరిగించలేదు. దోషానికిని, పాప బానిసత్వానికిని బాప్తిస్మంతో గల సంబంధం గ్రహించకుండానే బాప్తిస్మంవలన దేవునికి విధేయత చూపించడం అనేది ఆ కార్యంలో ఉన్న సమస్త ఉద్దేశాన్ని కోల్పోవడమే. బాప్తిస్మం ఒక వ్యక్తిని ప్రాచీన జీవిత విషయంలో మృతుడుగా చేసి నూతన జీవితాన్ని ఫలింపజేయాలి. బాప్తిస్మం పొందే వ్యక్తి తన పాపం విషయమై ఎంత అక్కర కలిగి ఉండాలంటే దానిని అతడు ఇక ఎన్నడూ అనుసరించకుండేలా తీర్మానించుకొని అది తొలిగించబడాలనే వాంఛ కలిగియుండాలి. ఈ విధంగా, బాప్తిస్మమందు, అతడు పాపాల విషయమై చనిపోయినవాడుగాను నూతన జీవితాన్ని జీవించడానికి స్వతంత్రు డవుతాడు (రోమా 6:6).

ఆకలిగొన్న వ్యక్తికి భోజనం పెట్టినట్టయితే అతడు దాన్ని తినడానికి అందుకుంటాడు కాని తనకిష్టమైన భోజనం అతని నోటి దగ్గరకు తెచ్చినా చనిపోయినవాడు దానిని అందుకోలేడు. అదేవిధంగా ఒకప్పుడు పాపంలో జీవించినవాడు పాపం విషయమై బాప్తిస్మమందు చనిపోయిన తరువాత పాపంచే అతడు ఇక ఎన్నడూ పాపపు చిక్కులోపడడు.

నూతన జీవితాన్ని ప్రారంభించడానికి మారుమనస్సు అనేది హృదయపు తీర్మానమై యుంటుంది; బాప్తిస్మంతో అది చేర్చబడినప్పుడు ఆయనతో కూడ పాతిపెట్టబడినట్టు యేసు యొక్క మరణ పునరుత్థానములయందు అతని హృదయం ఏకమైనదై అతడు నూతన జీవం పొంది నడుచుకొనేలా అది ప్రతిఫలిస్తుంది. ఈ విధంగా ఒకనికి బాప్తిస్మం పొందినప్పుడు క్రొత్త జన్మ సంభవిస్తుంది. బాహ్యమైన కార్యమే ఈ మార్పును తేలేదు. (అది అలా చేయగలిగినట్టయితే బలవంతంగా యితరులకు బాప్తిస్మమిచ్చి వారికి నూతన జీవాన్ని తేవచ్చు.) హృదయ పూర్వకమైన ప్రత్యుత్తరం జరిగినప్పుడు మాత్రమే ఈ మార్పు రాగలదు. ఈ ముగింపు సత్యం కానట్టయితే, రోమా 6:1–18లో భౌతికమైన కార్యమే హృదయపు మార్పును తెస్తుందని పౌలు వాదిస్తున్నటైతే, ఇది అటు పాత నిబంధన సూత్రాలతో గాని, ఇటు క్రొత్త నిబంధన సూత్రాలతో గాని ఏకీభవించదు.

## గలతీ. 3:26, 27

ఇలాటి బాంధవ్యమే బాప్తిస్మానికిని, మారిన జీవితానికిని ఉన్నట్టు గలతీ. 3:26, 27లో కన్పిస్తుంది. విశ్వాసం ద్వారా ఒకడు దేవుని కుమారుడవడం బాప్తిస్మం అనే సమయంలోనే, క్రీస్తును ధరించుకోవడం జరుగుతున్నట్టు పౌలు తెలిపాడు. దేవుని కుమారుడవడంలో, దేవునితో బాంధవ్యం కలిగినవాడని, దేవుని యొక్క స్వభావం కలిగినవాడనే భావం చేర్చబడియుంది. (''కుమారుడు'' లేక ''బిడ్డ'' అనేది గ్రీకులో *huios*, కొన్ని సార్లు ఆ స్వభావం కలిగి అని అర్థమిస్తుంది, మత్తయి 23:15; లూకా 16:8; యోహాను 12:36; ఎఫెసీ. 2:2; 1 థెస్స. 5:5.)

క్రీస్తును ధరించుకొన్నప్పుడు దేవుని స్వభావం పొందడానికి ప్రారంభమౌతుంది. ఒక వ్యక్తిని

చర్చి బిల్డింగ్‌కు తీసుకొని పోయినంత మాత్రాన అతడు గౌరవపదమైన పౌరుడు లేక ''పరిశుద్ధుడు'' ఎలా కాడో అలాగే బాప్తిస్మం అనే బాహ్యమైన కార్యంవలన ఒకని స్వభావంలో యిలాటి మార్పు కలుగదు. అలాటి మార్పు కేవలం హృదయ పూర్వకంగా విధేయత చూపించినప్పుడు కలుగుతుంది. సరిగా గ్రహించి హృదయ పూర్వకంగా విధేయత చూపించిన వ్యక్తి క్రొత్తగా జన్మించినవాడు, అంటే, అతడు బాప్తిస్మం పొందినప్పుడు దేవుని కుమారుడవుతాడు. కేవలం కర్మకాండ ఇలాటి మార్పును జరిగించదు.

## ఒకే బాప్తిస్మం

శరీరం ఒక్కటే, ఆత్మయు ఒక్కడే, నిరీక్షణ ఒక్కటే, ప్రభువు ఒక్కడే, విశ్వాసం ఒక్కటే, దేవుడొక్కడే అనే వాటిని ప్రస్తావించినప్పుడు ఏకత్వం యొక్క చర్చిలో పౌలు ఒకే బాప్తిస్మాన్ని ప్రస్తావించాడు (ఎఫెసీ. 4:4-6). ఇలా పేర్కొనబడిన వారిలో ముగ్గురు దైవికమైనవారు (ఆత్మ, ప్రభువు, దేవుడు, వారి బాంధవ్యంలో హెచ్చింపబడిన క్రమంలో చూపబడ్డారు); వాటిలో రెండు (శరీరం,విశ్వాసం) ముగ్గురైయున్న దేవత్వం ఐక్యతకు సహాయపడేలా ప్రసాదించినవి, మరి రెండు (నిరీక్షణ, బాప్తిస్మం) మానవుని యొక్క ప్రత్యుత్తరాలు. ఈ ఏడు వాస్తవాల్లో బాప్తిస్మం అనేది చేర్చబడడం ఐక్యత కొరకైన దేవుని సంకల్పంలో బాప్తిస్మానికి కొంత ప్రాముఖ్యత ఉన్నట్టు సూచిస్తుంది.

దేవుని పిల్లలగుటకు హృదయ పూర్వకంగా లోబడి (దేవుని స్వభావాన్ని ధరించుకోడానికి), క్రీస్తును ధరించుకొన్న వారియందు బాప్తిస్మము ఏకత్వాన్ని తెస్తుంది. ఈ విధంగా, అన్ని రకాలైన పూర్వచరిత్ర గలవారిని ఒకే ఆత్మసంబంధమైన స్వభావం గలవారుగా చేయడంలో బాప్తిస్మం ప్రజలకు రూపాంతరం తెస్తుంది. ఇందులో ''యూదుడని, గ్రీకు దేశస్థుడని, దాసుడని, స్వతంత్రుడని, స్త్రీయని, పరుషుడని భేదాన్ని పోగొట్టడం మాత్రమే గాక (దానికి బదులు) ... క్రీస్తునందు అందరిని ఏకం చేస్తుంది'' (గలతీ. 3:28). ఆత్మసంబంధమైన వాటితో గుప్తంకాని కేవలం భౌతికమైన కార్యం ఇలాటి ఒక రకమైన స్వభావాన్ని అనేక రకాలైన జనులలో ఏకత్వాన్ని తేలేదు. సువార్త ఉపదేశానికి జవాబుగా హృదయ పూర్వకమైన విధేయత మాత్రమే ఇలాంటి రూపాంతరాన్ని, ఐక్యతను తెస్తుంది.

## కొలస్సీ. 2:11-13

రోమా 6:3, 4లో కన్పించే సాదృశ్యాన్నే కొలస్సీ. 2:11-13లో పౌలు బాప్తిస్మానికి ఉపయోగించాడు; ఏదియెలాగున్నా, దానితో కొంత చేర్చబడిన ఉద్దేశం ఇక్కడ పౌలు యొక్క ఉద్దేశంలో ఉంది. రోమా 6:1-18లో, క్రీస్తులో ఉన్నవారు పాపంలో ఎందుకు కొనసాగకూడదు అనేదానికి కారణాలను పౌలు యిచ్చాడు. కొలస్సీ. 2:11-13లోనైతే యేసు యొక్క ఘనతను (కొలస్సీ. 2:9, 10) ఆయనయందు ఉన్నవారు పొందిన మేళ్లను అతడు చర్చించాడు.

క్రీస్తునందున్న వ్యక్తి సంపూర్ణుడుగా చేయబడ్డాడు (కొలస్సీ. 2:10), జీవితానికి శరీర సంబంధమైన అతని వైఖరి తొలగించబడింది, అతని అతిక్రమాలు క్షమించబడ్డాయి. క్రీస్తుతో కూడ బాప్తిస్మమందు అతడు పాతి పెట్టబడి ఆయనతో కూడ లేపబడినప్పుడు యిది సంభవించింది

(కొలస్సీ. 2:11–13). ''సున్నతి'' అనే ప్రయోగం జీవితానికి శరీర సంబంధమైన ఒకని వైఖరి తొలగించబడింది అని వర్ణించడానికి పోలికగా ఉపయోగించబడింది. ''అపరాధములచేత చచ్చిన వారైయుండగా'' అనే ప్రయోగం నిస్సహాయుడుగా పాపానికి విధేయుడై దేవునినుండి వేరుచేయబడిన స్థితిని వర్ణించడానికి ఉపయోగించబడింది. ఒకడు బాప్తిస్మం పొందకముందు (కొలస్సీ. 2:13), పాపంలో చచ్చినవాడై (ఆత్మ సంబంధమైన జీవంలేనివాడైయున్నాడు), అతడు సున్నతిలేనివాడైయున్నాడు (ఇంకను శరీర సంబంధమైన జీవితాన్ని జీవిస్తున్నాడు). అతడు బాప్తిస్మం పొందినప్పుడు మార్పు జరుగుతుంది; అతడు సున్నతి పొందినవాడవుతాడు. జీవితానికి అతని ప్రాచీన విధానం తొలగించబడుతుంది. అతడు జీవింపచేయబడిన వాడవుతాడు (ఆత్మ సంబంధమైన క్రొత్త జీవితం అనుగ్రహింపబడుతుంది). ఆత్మసంబంధమైన జోక్యం దాన్ని వెంబడింపకుండ భౌతికమైన కార్యమేదీ ఒకని జీవితంలో అలాటి మార్పును తేలేదు. బాప్తిస్మం అనేది వింతగా, దిగ్భ్రమంగా జరిగించే భౌతిక కార్యంవలన జీవితాలను మార్చదు; దానికి బదులు, ఆత్మసంబంధంగా దాని ఉద్దేశాన్ని ఆత్మసంబంధంగా చేర్చబడిన వాటిని గ్రహించిన వారి జీవితాల్లోను ఆత్మ సంబంధంగా మార్పు చేస్తుంది.

కొలస్సీ. 2:12, 13 ప్రకారం బాప్తిస్మంలో రెండు కార్యాలు సంభవిస్తాయి: (1) క్రీస్తు యేసును మృతుల్లోనుండి లేపిన దేవుడే ఆత్మసంబంధమైన మరణంలోనుండి ఆత్మ సంబంధమైన జీవంలోనికి లేపుననే విశ్వాసం అతనికి ఉంది గనుక మరణంలోనుండి జీవంలోనికి తేబడతాడు; మరియు (2) కలసి సమాధి చేయబడి, కలసి లేచి, క్రీస్తుతో కలిసి జీవించేలా ఆత్మసంబంధంగా అతడు సున్నతి చేయబడతాడు. బాప్తిస్మమందు ఒకడు భౌతికంగా లోబడడం ద్వారా సమాధి, పునరుత్థానం, యేసుక్రీస్తు జీవితంలో ఒకడు పాలుపొందుతాడు. ఈ వాస్తవం ఆత్మ సంబంధంగా పాలుపొందినట్టయితే శరీర సంబంధమైన పాత జీవితాన్ని తొలగించి అతనిని క్రొత్త ఆత్మసంబంధమైన జీవితంలోనికి ఈ కార్యం తెస్తుంది. ఈ విధానంవలన అతడు క్రొత్తగా జన్మించిన వాడుగా తాజాగా నూతన జీవితానికి వస్తాడు (యోహాను 3:3–5), అతని అతిక్రమాలన్నీ క్షమించ బడతాయి (కొలస్సీ. 2:13).

## విశ్వాసం, కృప, బాప్తిస్మం

దేవునియందలి విశ్వాసంపై ఆధారపడి ఆయన వాగ్దానం చేసిన దీవెనలు యిచ్చే బాప్తిస్మమే జీవితాలను మార్చి పాపక్షమాపణను తెచ్చే బాప్తిస్మం. బాప్తిస్మం పొందేవాడు పొందబోయే దీవెనలను గ్రహించినట్టయితేనే ఈ విశ్వాసం నిలిచియుంటుంది. బాప్తిస్మమందు మాత్రమే విశ్వాసముంచే వారికి కాదు. వారు పాపక్షమాపణ నిమిత్తము దేవుడు చేసిన పనియందు విశ్వాసం నిలిపినవారికి కృపనుబట్టి యేసే రక్షణ ప్రసాదిస్తారు (కొలస్సీ. 2:12).

విశ్వాసం, బాప్తిస్మం అనేవాటిచే ప్రత్యుత్తరమిచ్చిన వారికి కృప ద్వారా అనుగ్రహింపబడే దేవుని వరాలను G. R. Beasley-Murray అనే వారు సరిగా వర్ణించారు:

> విశ్వాసానికిని బాప్తిస్మానికిని దేవుడు అనుగ్రహించిన కృప యొక్క గుర్తింపు న్యాయమైందిగా ఉంది. అది తొలిగిపోలేనిదిగా నాకు కనబడుతుంది: విశ్వాసానికి దేవుడు అనుగ్రహించిన కృప బాప్తిస్మం అనే సందర్భానికి సంబంధించింది. బాప్తిస్మంలో దేవుడు

అనుగ్రహించే కృప కూడ విశ్వాసానికి సంబంధించిందే. అలాటి వరాలను కోరడానికి విశ్వాసానికి యోగ్యతలేదు మరియు వాటిని అనుగ్రహించడానికి బాప్తిస్మానికి శక్తిలేదు; అవన్నీ, మానవుని విశ్వాసానికిని, బాప్తిస్మానికిని నడిపించే దేవునివే. ఆయన ఏలుబడిలో వాటిని అనుగ్రహించడం అనేది ఆయనకు అభీష్టమైంది. అందువలన విశ్వాసం అనేది స్వయం పరిపూర్ణతగా ప్రాతినిధ్యంగా ఉండరాదు; సువార్తలో, బలిలో, సంఘంలో క్రీస్తు దాని దగ్గరకు వస్తారు, అవన్నీ అవసరమైయుంటాయి. బాప్తిస్మాన్ని తనంతట తానే పని చేసేదిగా ఎంచకూడదు. మానవ స్వభావంతో సంబంధం లేకుండానే దేవుడే క్రియ చేసే బాప్తిస్మంలో దేవుడు ఏమి చేస్తారో అనే గ్రహింపు లేకుండా లేక బాప్తిస్మం తరువాత తగిన విధేయత యొక్క ఉద్దేశాన్ని రుజువు చేయకుండా జరిగేది కేవలం దానికొరకు అడిగే మానవ విశ్వాసం యొక్క క్రియకు ప్రాతినిధ్యం యివ్వడం తప్పు అవుతుంది. దేవునిచే ఏర్పాటు చేయబడిన విశ్వాసం కొరకు దేవుని కృప కలుసుకొనే చోటు బాప్తిస్మమైయుంది.[1]

## ఎఫెసీ. 2:4-9, కొలస్సీ. 2:12, 13 యొక్క పోలిక

ఎఫెసీ. 2:8, 9 ఉపయోగించి అనేక మతశాఖలవారు రక్షణకు కేవలం విశ్వాసమే అవసరమని చెబుతారు. ఎందుకంటే వారు దీన్ని నమ్మి బాప్తిస్మాన్ని క్రియగా ఎంచుతారు. రక్షణ కొరకు దేవుడు కోరిన వాటిలోనుండి బాప్తిస్మాన్ని వారు మినహాయిస్తారు.

ఇలాటి వాదన రక్షణనుండి విశ్వాసాన్ని కూడ మినహాయించవచ్చు ఎందుకంటే 1 పేతురు 3:21లో పేతురు యిలా వ్రాశాడు, ''దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది,'' తనలో చేర్చబడని దానిని మినహాయించేలా ప్రతి వచనము ఒంటరిగా నిలిచినట్టయితే అప్పుడు విశ్వాసం, మారుమనస్సు అనేవి రక్షణకు అవసరముండదు. ఎందుకంటే, 1 పేతురు 3:21లో అవి దాఖలు చేయబడలేదు. ఇతర వచనాల్లో దేవుడు కావాలని కోరినవాటిని మినహాయించేలా బైబిల్లోని ఏ వచనము ఉపయోగించకూడదు. అలా చేస్తే బైబిలును పరస్పర విరుద్ధంగా చేసినవారమౌతాము. బైబిలును సరిగా ఉపయోగించాలంటే, ఒకడు ఇతర వచనాల్లో దాఖలు చేయబడిన వాటిని మినహాయించకూడదు కాని, యితర వచనాల్లో చేర్చబడిన వాటన్నిటిని చేర్చాలి. ఈ మార్గంలో ఒకడు బైబిలును సంధించినట్టయితే తనకు అదే సమన్వయం కలిగియుంటుంది.

ఎఫెసీ. 2:4-9, కొలస్సీ. 2:12, 13యొక్క పోలిక ఎఫెసీ. 2:8కిని 1 పేతురు 3:21కిని మధ్యగల సమన్వయాన్ని చూపుతుంది. ఈ వచనాల్లో పౌలు ఉపయోగించే పలు ప్రయోగాలను ఒకడు అర్థం చేసుకొన్నప్పుడు ఈ సమన్వయం తేటపడుతుంది. అతడిలా అన్నాడు, ''అయినను దేవుడు... మనము మన అపరాధముల చేత చచ్చిన వారమైయుండినప్పుడు సయితము మనయెడల చూపిన తన మహా ప్రేమ చేత మనలను క్రీస్తుతోకూడ బ్రదికించెను. కృపచేత మీరు రక్షింపబడి యున్నారు. క్రీస్తుయేసునందు ఆయన మనకు చేసిన ఉపకారము ద్వారా అత్యధికమైన తన కృపా మహదైశ్వర్యమును రాబోవు యుగములలో కనుపరచు నిమిత్తము, క్రీస్తుయేసునందు మనలను ఆయనతో కూడ లేపి, పరలోకమందు ఆయనతో కూడ కూర్చుండ బెట్టెను'' (ఎఫెసీ. 2:4-6). ''మీరు కృప చేత రక్షింపబడియున్నారు'' అని 5వ వచనంలో కన్పించేదే ఎఫెసీ. 2:8లో తిరిగి చెప్పబడింది.

ఒకడు కృపచేత రక్షింపబడ్డాడని పౌలు నమ్మాడా? లేదా అనేది ప్రశ్న కాదు. ఒకడు కృపచేత రక్షింపబడ్డాడని అతడు నమ్మింది ఎప్పుడు? ఎఫెస్సులో ఉండే స్థానిక సంఘం పౌలు వ్యక్తిగతంగా ఉపదేశించినప్పుడే అర్థం చేసుకొనియుండవచ్చు. మనమైతే యితర రచనల్లో ఉండే తక్కిన ప్రతిపాదనలను పరీక్షించడంవలన దాని అర్థమేదో నేర్చుకోవలసి యుంటుంది.

కొలస్సీలోని స్థానిక సంఘానికి వ్రాసినప్పుడు ఈ విషయాన్ని గూర్చి పౌలు యొక్క గ్రహింపు ఏదో తేటబడుతుంది:

> మీరు బాప్తిస్మమందు ఆయనతోకూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలోనుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతోకూడ లేచితిరి. మరియు అపరాధములవలనను, శరీరమందు సున్నతిపొందక యుండుటవలనను, మీరు మృతులై యుండగా, దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞలవలన మనమీద ఋణముగాను, మనకు విరోధముగాను నుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి, దానిమీది చేవ్రాతను తుడిచివేసి, మనకు అడ్డములేకుండ దానిని ఎత్తివేసి మన అపరాధములన్నిటిని క్షమించి, ఆయనతో కూడ మిమ్మును జీవింపచేసెను (కొలస్సీ. 2:12, 13).

ఎఫెసీయులకు, కొలస్సయులకు మధ్యగల పరస్పర సంబంధాన్ని గుర్తించి: రెండు పత్రికల్లోను పౌలు ఒకే భావాన్ని చర్చించాడు: (1) అపరాధములతో చచ్చినవారు (ఎఫెసీ. 2:5; కొలస్సీ. 2:13), (2) ఆయనతో కూడ లేపబడ్డారు (ఎఫెసీ. 2:6; కొలస్సీ. 2:12), (3) ఆయనతో కూడ బ్రతికింపబడ్డారు (ఎఫెసీ. 2:5; కొలస్సీ. 2:13), (4) విశ్వాసం ద్వారా (ఎఫెసీ. 2:8; కొలస్సీ. 2:12), (5) చేతులతో చేయబడని, అంటే క్రియలవలన కలిగినది కాదు (కొలస్సీ. 2:11; ఎఫెసీ. 2:9), మరియు (6) రక్షింపబడ్డారు అంటే అపరాధములన్నీ క్షమించబడ్డాయి (ఎఫెసీ. 2:8; కొలస్సీ. 2:13).

ఈ ప్రతిపాదనలన్నీ ఒకటిగా ఉన్న కారణాన్నిబట్టి ఒకే రకమైన సంభవాన్ని గూర్చి పౌలు చర్చించియుండాలి. తన పాఠకులు బాప్తిస్మం పొందినప్పుడు విశ్వాసం ద్వారా కృపచేతనే వారి అతిక్రమములనుండి రక్షించబడ్డారు. ఎఫెసీ. 2:8లో చెప్పబడినట్టు ''రక్షింపబడ్డారనే'' ప్రయోగం *perfect participle*యై ఉంది. గతంలో జరిగిన ఒక కార్యాన్ని బట్టి ప్రస్తుతం ఉన్న పరిస్థితిని పౌలు యోచిస్తున్నట్టు అది సూచిస్తుంది. *Aorist participle*లా ''క్షమింపబడినవారై'' (కొలస్సీ. 2:13) అనే ప్రయోగం గత కార్యం ఎప్పుడు సంపూర్ణమయిందో అది సూచిస్తుంది.

అది ఎప్పుడు జరుగుతుందని పౌలు అంటాడు? ఒకడు యేసుతో కూడ పాతి పెట్టబడినవాడై ఆయనను మృతులలోనుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వాసముంచుట ద్వారా ఆయనతో కూడ లేచినప్పుడు మాత్రమే (కొలస్సీ. 2:12).

పౌలు ప్రకారం, రక్షణ అనేది విశ్వాసంద్వారా కృపచేతనే. అయినా, ఒకడు క్రీస్తుతో కూడ లేపబడి అతడు ఆయనతో జీవింపచేయబడువరకు కృపద్వారా అనుగ్రహించబడే రక్షణ కలుగదు (ఎఫెసీ. 2:5). ఒకడు బాప్తిస్మం పొందినప్పుడు ఆయనతో కూడ పాతి పెట్టబడినవాడై ఆయనను మృతులలోనుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచినప్పుడు అది సంభవిస్తుందని పౌలు స్పష్టంగా బోధించాడు (కొలస్సీ. 2:12, 13). ఒకడు బాప్తిస్మంలో ప్రభువైన యేసుతో కూడ పాతిపెట్టబడి తిరిగి లేచినప్పుడు విశ్వాసం ద్వారా రక్షణను

పాపక్షమాపణను దేవుని కృపచేత తెస్తుందని పౌలు బోధించిన దాన్ని మనం నమ్మవచ్చు. విశ్వాసం బాప్తిస్మాన్ని మినహాయిస్తుందని ఎవడైనా బోధించినట్టయితే అది ఎఫెసీ, కొలస్సీ పత్రికల్లో పౌలు బోధలో ఉన్న సమన్వయాన్ని నాశనం చేస్తుంది.

ఎఫెసీ. 2:4–9, కొలస్సీ. 2:12, 13లు జత చేయబడినప్పుడు, రక్షణను గూర్చిన పౌలు యొక్క బోధ స్పష్టమౌతుంది:

> అయినను దేవుడు కరుణాసంపన్నుడైయుండి, మనము మన అపరాధములచేత చచ్చినవారమై యుండినప్పుడు సయితము మనయెడల చూపిన తన మహా ప్రేమచేత మనలను క్రీస్తుతోకూడ బ్రదికించెను. కృపచేత మీరు రక్షింపబడియున్నారు. క్రీస్తుయేసునందు ఆయన మనకు చేసిన ఉపకారముద్వారా అత్యధికమైన తన కృపా మహదైశ్వర్యమును రాబోవు యుగములలో కనుపరచునిమిత్తము, క్రీస్తుయేసునందు మనలను ఆయనతో కూడ లేపి, పరలోకమందు ఆయనతోకూడ కూర్చుండబెట్టెను. మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు.

బాప్తిస్మమందు పాపక్షమాపణ అనుగ్రహించు సామర్థ్యం తనలో లేనందున, ఒకడు బాప్తిస్మం పొందినప్పుడు కలిగే రక్షణ దేవుని కృపద్వారా అనుగ్రహించబడుతుంది. దేవుని క్రియయందలి విశ్వాసమునుబట్టి ఒకడు బాప్తిస్మమందు విధేయతను కనపరచినప్పుడు దేవుని కృప పాపాన్ని తొలగించి, రక్షణను తెచ్చే శుద్ధీకరించు యేసు రక్తాన్ని ప్రసాదిస్తుంది. కృపచేత విశ్వాసం ద్వారా రక్షణ అనేది బాప్తిస్మాన్ని మినహాయించదు, కాని దాన్ని చేర్చుతుంది. ఎందుకనగా పౌలు దీన్ని బోధించాడు (ఎఫెసీ. 2:4–9ని కొలస్సీ. 2:12, 13తో పోల్చి చూచినప్పుడు ఎఫెసీ. 2:8 మరియు 1 పేతురు 3:21లను సమన్వయము చేస్తోంది).

## 1 కొరింథీ. 1:17

1 కొరింథీ. 1:17లో పౌలు యిలా అన్నాడు, ''బాప్తిస్మమిచ్చుటకు క్రీస్తు నన్ను పంపలేదు గాని, క్రీస్తు యొక్క సిలువ వ్యర్థము కాకుండునట్లు వాక్చాతుర్యము లేకుండ సువార్త ప్రకటించుటకే ఆయన నన్ను పంపెను.'' ఈ వచనంలో పౌలు బాప్తిస్మం ప్రాముఖ్యం కాదని తెలియజేసినట్టు కొందరు బోధించారు. పౌలు బాప్తిస్మమిచ్చాడు మరియు అనేక ప్రజలను బాప్తిస్మం పొందేలా ప్రోత్సహించాడు (అపొ. 18:8) గనుక అలాటి ముగింపు సత్యానికి దూరమైంది.

గ్రీకులో ఈ అమరిక (*ou*, not ... *alla*, అయితే) ''బాప్తిస్మం యివ్వడానికి కాదు, కాని సువార్తను ప్రకటించడానికి'' అని తర్జుమా చేయబడింది. మొదటి దాన్ని వ్యతిరేకించకుండ రెండవ భావాన్ని నొక్కి చెప్పడం ఈ విధంగా జరిగింది. ఈ అమరికపై Robert W. Funk యిలా కామెంట్ చేశాడు, "*Ou ... alla*" అంటే దానంత ఎక్కువ కాదు అని అర్థం. ... అంటే అందులో మొదటి సంగతి పూర్ణంగా వ్యతిరేకింపబడలేదు, అది కేవలం తక్కువ స్వరంతో పలుకబడింది మాత్రమే (మార్కు 9:37; మత్తయి 10:20; యోహాను 12:44; అపొ. 5:4 మొదలైనవి).[2] Maximilian Zerwick దీన్ని గూర్చి వ్రాసినప్పుడు సముచ్ఛయాన్ని దానితో చేర్చాడు, " ... it

is a Semitic peculiarity to express one member negatively so as to lay more stress on the other saying, not A but B, where the sense is, not so much A as B, or, B rather than A.” ఉదాహరణలగా 1కొరింథీ. 1:17; మత్తయి 10:20; యోహాను 12:44; మార్కు 9:37; లూకా 10:20; యోహాను 7:16లను అతడిచ్చాడు.[3] యితర వ్యాకరణ కర్తలు కూడ అలాటి భావాన్నే వ్యక్తపరచారు.[4]

1కొరింథీ. 1:17లో పౌలు చెప్పిందేమంటే క్రీస్తు తన్ను కేవలం బాప్తిస్మం యివ్వడానికే పంపలేదుగాని దానికంటే సువార్తను ప్రకటించడానికి కూడ పంపినట్టు చెప్పాడు. బాప్తిస్మం ముఖ్యమైయింది కాదని క్రీస్తు చెప్పినట్టు అతడనలేదు, కాని సువార్త అనేది మొదట ముఖ్యమైయింది, బాప్తిస్మం రెండవదిగా ప్రాముఖ్యం వహిస్తుందని అన్నాడు. ఇది సత్యమే ఎందుకంటే – సువార్త గ్రహింపు లేకుండానే బాప్తిస్మం పొందినవారు, బాప్తిస్మం అనే మాటకు సరియైన అర్థం గ్రహించనివారు కేవలం వారు బాప్తిస్మం పొందినంత మాత్రానే మేలు పొందలేరు. రక్షణ అనేది బాప్తిస్మం పొందడం కంటే మిన్నైనది కాబట్టి, సువార్త ప్రకటన అనేది మొదట ముఖ్యమైంది ఎలాగంటే బాప్తిస్మంతో జతకూడిన సమర్పణ యొక్క బాధ్యతను శ్రోతలు అంగీకరించేలా అది సిద్ధ పరచుతుంది. బాప్తిస్మం పొందేవారు సువార్తను గ్రహించాలనే ఆవశ్యకతను పౌలు గుప్తం చేశాడు.

## 1 కొరింథీ. 12:13

1 కొరింథీ. 12:13 అనేది బాప్తిస్మంపై పౌలు యొక్క ఉపదేశాన్ని సూచించే మరియొక లేఖన భాగమైయుంది. దీని యొక్క చర్చకొరకు 168వ పేజీ చూడు.

## ముగింపు

యేసు యొక్క విమోచనా కార్యానికి హృదయమునుండి మానవుడు చూపించే ప్రత్యుత్తరంగా పౌలు బాప్తిస్మాన్ని చూశాడు. బాప్తిస్మానికి విధేయత చూపేవాని జీవితంపై దాని ప్రభావం కనపరచునట్టు దాన్ని అతడు ఒక కార్యంగా ఆలోచించాడు. భౌతికమైన కార్యంగా బాప్తిస్మాన్ని చిత్రిస్తూ దానిలో ఆత్మీయంగా ఒకడు యేసు మరణం, సమాధి, పునరుత్థానములయందు ఐక్యము కలిగి, నూతన జీవితము, క్రొత్త బ్రతుకు, దేవునితో క్రొత్త బాంధవ్యం, క్రీస్తును ధరించుకోవడం, ఒకని పాత స్వభావమునుండి నూతన స్వభావం ధరించుకోవడం, పాప భూయిష్టమైన తన గత జీవితంనుండి నూతన జీవితానికి మార్పు పొంది, గత పాపంనుండి విడిపించబడి అపరాధములన్నీ క్షమించబడినవాడై ఉంటాడు. అర్థరహితమైన కర్మకాండకు లోబడడంకంటే బాప్తిస్మం అధికమైందిగా పౌలు భావిస్తాడు.

సూచనలు

[1]G. R. Beasley-Murray, *Baptism in the New Testament* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 273. [2]Robert W. Funk, *A Greek Gram-*

*mar of the New Testament* (Chicago: University of Chicago Press, 1961), 233. [3]Maximilian Zerwick, *Biblical Greek*, trans. Joseph Smith (Rome: n.p., 1963), 150. [4]See, for example, James H. Moulton, *A Grammar of New Testament Greek*, vol. 1, 3d ed. (Edinburgh: T. & T. Clark, 1906), 329.